# సమానత్వమా? అధికారమా?

ప్రఫుల్లచంద్ర



"ఏమే! చారు కలే!..."

"సారీ, సర్! ఈ పూట చారు కాదు. గుజ్జిగ పులుసు!"

"హత విధీ!" నెత్తి బాదుకున్నాడు రావ్. భార్య తెలుగు మీడియం బి.ఎస్‌సి. మరి!

"చారు కలే! అంటే తెలియదా?! నీకు చదువు చెప్పిన కాలేజీని దూరుదువా? డిగ్రీ ఇచ్చిన యూనివర్సిటీని దూరుదువా?"

"మీరెక్కడ దూరినా నా కభ్యంతరం లేదు గాని, బారులో దూరకండి. పాపి కొంపల్లో దూరకండి."

రెండుసార్లు నెత్తి బాదుకున్నాడు రావ్. "దూరడం అంటే తిట్టడం అని నీకు తెలియదా కో!" అన్నాడు.

"మీ కొక్కొరొకో భాష నాకు తెలియదు గాని, ఏమండీ... మీరు ఆఫీసుకి వెళ్ళాక, ఇంట్లో నాకేమీ తోచి చావడం లేదండీ నవల లేవైనా..."

"రాజా కొక నవతా రాజాన్ని అద్దెకు తెచ్చి పడివేయుదు, నవలామణీ దింగటిల్లకుము. సరియేనా?"

"మరి...మరి... నాకు వెల వెలా జాకెట్ మనీ కావాలండీ..." అతని షర్ట్ గుండీలు సవరిస్తూ గారాలు పోయింది.

"జాకెట్ మనీ అనవేమి?"

"మగవారికి పాకెట్ మనీలాగ ఆడవారికి జాకెట్ మనీ! వ్యాత ఖర్చుకి!"

"ఓ ఇదా సంగతి! గ్రహించితి! ఇదియు అను గ్రహించితి!"

"ఎక్కువ వరం!... మన వీధిలోనే మహిళా మండలి..."

"దూరుము! దూరుము!" వెంటనే అనుజ్ఞ ఇచ్చేడు.

"అంటే తిట్టడమా?"

ఇద్దరూ నవ్వుకున్నారు.

• • •

"అబ్బా! ఉప్మాలో 'మా' లేదు!"

"అంటే?"

"ఉప్పు మాత్రమే ఉంది."

"సారీ, సర్! నవల మంచి సస్పెన్స్‌లో ఉంటే, ఆ పట్టులో ఎక్కువ పడేశా కాబోలు!"

ఉప్మా వదిలి టీ తాగి ఆఫీసుకి వెళ్ళి పోయాడా హతభాగుడు — కాదు — నవలా బాధితుడు!

• • • •

నవలలు అద్దెకిచ్చే కొట్టు కుర్రాడు గుమ్మం లోంచే "పుస్తకం ఇచ్చేయండీ" అంటూ గొడవ పెడుతున్నాడు.

"ఇంకా కొద్ది పేజీలే ఉన్నాయి. పని చూసుకు మళ్ళా రా. పది నిముషాల్లో ఇస్తా" అంటోందామె చదువుతూనే.

వాడు కదలలేదు. ఇచ్చేవరకూ కదిలేటట్టు లేడు. అవతల స్టౌ మీద ఎసరు కాగుతున్నది.

నవలా? ఎసరా? దేనికోసం దేన్ని త్యాగం చేయాలి?

ఆమె అవస్థ గమనించి వరం ఇచ్చేశాడు రావ్. "ఎసరు నేను చూసుకొంటా—నీవు చదువుకొమ్మా, కోమలాంగీ!" అంటూ వంట గదిలో దూరాడు.

"థాంక్యూ, సర్!" ఆమె కళ్ళు మిలమిల మెరిశాయి.

• • • •

ఆఫీసు పని పెందలాడే ముగించి భార్యామణితో సినిమాకి పోదామని ఉత్సాహంగా ఇంటికి వచ్చిన రావ్‌కి తాళం కప్ప స్వాగతం చెప్పింది. తాళం చెవి ఎవరికి ఇచ్చి ఉంటుందా — అని దిక్కులు చూస్తూ మెట్ల మీద కూలబడ్డాడు గోళ్ళు కొరుక్కుంటూ.

గోళ్ళు అయిపోయాయి గాని, భార్య ఇంకా రాలేదు.

కాలి గోళ్ళు కొరుక్కోవాలా, వద్దా అని మతమతమవుతున్న తరుణంలో ఆమె వచ్చింది! వచ్చేసింది — కరుణించిన దేవతలా.

"సారీ, సర్! మహిళా మండలిలో ఆలస్యం అయి పోయింది!" తాళం తీస్తూ క్షమార్పణ చెప్పేసింది. అతడు లోపలికి రాగానే అధిక టిక్కని...కి... ఇచ్చింది.

కోపం మరిచిపోయాడు రావ్.

ఇక ఇంట్లోనే సినిమా!

• • •

వెలలు గడుస్తున్న కొద్దీ గంగిగోవు లాంటి రావ్‌కి క్రమంగా కోపం ఎక్కువ అవుతున్నది, భార్య ప్రవర్తన పట్ల. అవదూ మరి?

ప్రతిరోజూ ఉదయం భార్యని లేపి తానే కాఫీ కాచి ఇస్తున్నాడు.

వారంలో కనీసం పది సార్లైనా తానే వంట చేస్తున్నాడు—వడ్డన కూడా తరుచుగా తనే చేస్తున్నాడు.

పిల్లైనప్పుడల్లా ఇంటి పనితో భార్యకు

# కొత్త కబుర్లు

## కొవ్వెక్కిన జీవులు

కొవ్వెక్కితే మనుష్యులు మనలో చాలామంది ఉంటారు. అంతగా కొవ్వు పట్టించుకోవలసిన అవసరం మనుషుల్లో లేదు గాని జంతువులకు మాత్రం ఉన్నట్లు కనిపిస్తుంది. అవసరమొచ్చినప్పుడు శక్తికీ, అత్యవసర పరిస్థితుల్లో నీటికోసం జంతువులు కొవ్వును దాచుకుంటాయి. దాచుకున్న కొవ్వును వాడుకుంటాయి. అవసరానికి దాచుకునే కొవ్వు ఒక్కొక్కసారి అసలుకే ముప్పు తేలదు.

మనుష్యుల్లో చూడండి. మితిమీరి పేరుకున్న కొవ్వు ఎన్నో జబ్బులకు, రోగాలకు, చివరకు మరణానికి ఎలా దారి చూపుతుందో.

సాధారణంగా శరీరంలో అదనంగా ఉన్న కొవ్వు చర్మం కింద ఒక పొరలాగ ఏర్పడుతుంది. రగ్గు కప్పుకున్నట్లుగా ఉండి ఒక విధంగా ఇది ఉష్ణ నష్టాన్ని కలగనీయకుండా చలిబాధ నుండి కాపాడుతుంది.

చలి ప్రదేశాలలోని జంతువుల విషయంలో అయితే ఇది సరే! కొవ్వు పొర ఉపయోగపడుతుంది. కాని ఎడారుల్లో తిరిగే ఒంటెలున్నాయి. వాటి సంగతి ఏమిటి మరి! అవికూడా ఇతర జంతువుల మాదిరిగానే కొవ్వును దాచుకుంటాయి. అది చర్మం కింద ఒక పొరలాగ ఏర్పడితే కలిగే వేడికి చచ్చిపోతాయి.

అందుకనే ఆ ఎడారి జంతువులు తగిన జాగ్రత్తలు తీసుకుంటాయి. ఒక్కోసారి దాదాపు 110 నుండి 120 కిలోల దాకా ఉండే తమ కొవ్వు సంపదను శరీరమంతా చర్మంకింద దాచుకోక, ఒక్కచోటనే తమ మూపురంలో (హంప్) దాచుకుంటాయి. ఇందువల్ల శరీరం వేడెక్కే ప్రమాదమే లేదు.


జెర్బోస్, జెర్బిల్స్ అనే కొన్నిరకాల జంతువులు మరోక పద్ధతిని అవలంభిస్తాయి. తమ కొవ్వును తోకలలో దాచుకొని మిగిలిన శరీరమంతా 'ట్రిమ్'గా హాయిగా ఉంచుకుంటాయి.

ఈ జంతువులు నీరు దొరకని సమయాల్లో వేరే గత్యంతరం లేక పేర్చుకున్న కొవ్వును కరిగించి ఉపయోగించుకుంటాయి. అందువల్లనే ఒంటెలు ఒక్కసారిగా దాదాపు 45 రోజులుకూడా నీళ్లు తాగకుండా తమ పనులను తాము యథాప్రకారంగా చేసుకుంటూ గడపగలవు.

కొవ్వునుండి నీటిని తయారు చేసుకొనటం చాలా తెలివైన పని. ఆక్సీకరణ చెందటం వల్ల కొవ్వునుండి నీటితోపాటు కొంత శక్తికూడా విడుదలవుతుంది. జంతువులు ఈ శక్తి సహాయంతో తమ దైనందిన కార్యక్రమాలు చేస్తుంటాయి. అలాంటప్పుడు వాటికి వేరే ఆహారం అవసరం లేదు.

ఈ కారణంగానే పట్టుబడ్డ ఎడారి జంతువులు చాల దప్పికతో ఉంటాయి. బోనులో ఉండే వాటికి పని ఉండదు గాబట్టి శక్తిని వినియోగించే పద్ధతి గూడా ఉండదు. శక్తితోబాటు నీరు కూడా రావాలంటే కొవ్వు ఆక్సీకరణ చెందాలి. శక్తి అక్కరలేదు కాబట్టి, ఆక్సీకరణ జరగదు కాబటి నీరు తయారుకాదు. అందుకనే ఆ జంతువులు దప్పికగొని ఉంటాయి.

- కొత్త శేషాద్రి శేఖరం




సాయం చేయడం ఆతని పోటీ. ఇందుకు ప్రతిగా ఆమె తనను మరింతగా ప్రేమిస్తుంది — అనుకున్నాడు. కాని అతడు పని చేస్తుంటే కనీసం దగ్గర కూర్చోవడం కూడా ఆమెకు బాధగానే ఉంది కాబోలు, పుస్తకం పుచ్చుకొని పడక గదికి పోయి మంచం మీద దొర్లుతూ చదువుకోవడం మొదలు పెట్టింది. భార్యను ఏమీ అనలేక లోలోనే కోపాన్ని పెంచుకుంటున్నాడు రావ్.

అరోజు అతడు ఇంటికి వచ్చే సరికే అమ్మా, చెల్లీ మెట్లమీద కూచుని ఉన్నారు— చుట్టూ సామాను...

ఇంటికి తాళం! వాళ్ళు చాలా సేపట్నుంచీ నిరీక్షిస్తున్నట్టు తెలుస్తూనే ఉంది. భార్య మహిళా మండలికి వెళ్ళినట్టుంది. అప్పుడే వస్తున్న పక్కింటి కుర్రాణ్ణి మహిళా మండలికి పంపాడు.

"ఎప్పుడువచ్చారు? ఏమిటివిశేషం?" అడిగాడు తల్లిని.

అతడు తల్లివైపు చూడలేకపోతున్నాడు. మనస్ఫూర్తిగా మాట్లాడలేక పోతున్నాడు. కొడుకు పరిస్థితి అర్థం అయిందామెకు.

"వస్తున్నట్టు ముందుగా ఉత్తరం రాయించక పోవడం నాదే తప్పు" అంది విశాలంగా.

తాళాలూపుకుంటూ అప్పుడే వచ్చింది శ్రీమతి.

ఏ మాత్రం సభ్యత తెలిసిన మనిషి అయినా — అలా జరిగినందుకు నొచ్చుకుంటుంది. కాని ఆమె భర్త ఆఫీసునుండి ముందుగా రావడం, చుట్టాలు ముందు హెచ్చరిక లేకుండా వూడిపడడం —వాళ్ళదే తప్పు అయినట్టు మాట్లాడింది. రావ్ కోపంగా చూడబోయాడు గాని, అలవాటు లేని పని!

ఇక వంట... అలవాటు తప్పిందేమో, గిన్నెలతో రుసబుసలాడుతూందామె. తల్లి ఎదుట తానే వండడానికి అతనికి అభిమానం అడ్డు వచ్చింది. ఇతరులున్నప్పుడైనా భార్య కాస్త నవ్యంగా ప్రవర్తిస్తే బాగుండును అనుకున్నాడు—ఆమెకు ఎలా చెప్పడం?


కోడలి రుసబుసలు చూచీ తానే వంటకు పూనుకున్నది అమ్మ. అతనికి తల కొట్టేసినట్టు అనిపించినా, ఏం చేయగలడు?

భోజనాల దగ్గర తన రాకకు కారణం చెప్పింది అమ్మ. నాన్నగారికి ఈ మధ్య ఒంట్లో బాగుండలేదట. గుండె భారం, ఆయాసం—ఈ మధ్య ఆయన్ని బలవంతంగా ఆసుపత్రికి తీసుకెళ్తే — ఇంత అశ్రద్ధ చేశారేమిటని డాక్టర్లు ఆస్పత్రిలో చేరవలసి ఉంటుందనీ, భారీగా ఖర్చు అవుతుందనీ చెప్పారట.

"నువ్వేమైనా డబ్బు సర్దగలవేమోనని..." అంది అమ్మ.

తండ్రికి ప్రాణం మీదకు వచ్చినందుకు చాలా బాధపడ్డాడు రావ్. తప్పకుండా డబ్బు ఇస్తానన్నాడు.

మరురోజు బ్యాంకుకి వెళ్ళాడు. తల వంచుకుని తిరిగివచ్చాడు. వాళ్ళది జాయింట్ అకౌంట్. భార్యా భర్తల్లో ఎవరైనా డబ్బు తీసుకోడానికి వీలుంది. అకౌంట్‌లో సుమారు రెండు వేలు ఉండాలి. కాని తనకు తెలియకుండా భార్య డబ్బంతా ఎప్పుడో తీసే



సింది. భార్యవైపు కొరకొర చూశాడు.

"మీరు డబ్బు సర్దుబాటు చేస్తానంటే, ఇంకో బ్యాంక్‌లో ఎక్కడైనా దాచారేమో అనుకున్నా. ఈ బ్యాంక్‌కే వెళ్తున్నానని మీరు చెప్పి ఉన్నట్టయితే, డబ్బు లేదని ముందే చెప్పే దాన్నిగా!" అంది.

పట్టరాని ఆగ్రహం కలిగిం దతనికి.

నిస్సహాయంగా తల్లి వైపు చూశాడు. ఉత్తి చేతులతో తిరిగి వెళ్ళడం ఆమె కిష్టం లేదు. మాతురు చేతిలోని బంగారు గాజులు తీసింది, అమ్మి పెట్టమని.

ఛెళ్ళున కొట్టినట్టు బాధ పడ్డాడు రావ్. వెంటనే బయటకు వెళ్ళాడు. ఏం తంటాలు పడ్డాడో ఏమో వెయ్యి రూపాయలు తెచ్చి తల్లి కిచ్చి బండి ఎక్కించాడు. ఒకటి రెండు రోజుల్లో సెలవు పెట్టి ఇంకా డబ్బు తెచ్చి తండ్రికి మంచి వైద్యం చేయిస్తానని వాగ్దానం చేశాడు.

భోజనం చేయకుండానే స్టేషన్ నుండి అటే ఆఫీసుకి వెళ్ళిపోయాడు. మధ్యాహ్నం టిఫిన్ కోసం ఇంటికి వెళ్ళనే లేదు.

ఆకలితో నకనక లాడుతూ సాయంకాలం ఇంటికి చేరాడు. దీక్షగా నవల చదువుకొంటున్నది భార్య.

ఎంతో ఆత్రతగా తనకోసం ఎదురు చూస్తూ కంటుందనుకున్నాడు. కాని ఆమె అసలు అతని ఉనికి గమనించనే లేదు. అతని మనస్సు చివుక్కుమంది. అతడు ముఖం కడుక్కొని వచ్చాక గుర్తించింది.

"స్టేషన్ నుంచి ఇంటికి రాలేదేం? ఏ హోటల్‌లో భోజనం చేశారేమిటి? నేను మాత్రం బృందావన్‌లో భోజనం చేశాను, వండుకోలేక. హోటల్ భోజనం ఏనా వంటకంటే చాలా బాగుంది!" అంది నవ్వుతూ.

ఆ క్షణంలో ఆ షాక్ అతనికి జీర్ణం కాలేదు. కొరకొర చూస్తూ ఉండిపోయాడు.

## 2

"ఏయ్! కొత్తగా వచ్చిన మా ఆఫీసర్‌గార్ని మన ఇంటికి భోజనానికి పిల్చాను. స్పెషల్స్ గ్రాండ్‌గా చెయ్. పదకొండు గంటలకు వస్తాడాయన."

బిత్తరపోయినట్లు చూసింది మృదుల. "ఎలాగండీ! ఇవాళ నేను ఆఫీసుకి వెళ్ళాలి." భయపడుతూనే అంది.

"ఆదివారం ఏ పనికి ఆఫీసుకి? సెలవు రోజుల్లో ఆఫీసుకి వెళ్ళడం — దేన్ని ఉద్ధరించడానికి? ఆఫీసర్‌తో సరసాలా?"

[illegible] సన్నిహితంగా మాట్లాడడు భార్యతో. పూర్వం అందరితో చక్కగా మాట్లాడతాడు. జోకులు వేస్తాడు. నవ్వుతాడు. నవ్విస్తాడు. కాని ఇక్కడ మాత్రం ఫుల్!

"మృదూ...!" అని సన్నిహితంగా భర్త పిలవాలని ఆ క్షణాని కోరుకుంటుంది. కాని "ఏయ్, చెయ్యూ!" అని పిలవడమే అతని అభిమానం! భార్యతో సన్నిహితంగా మాట్లాడరాదని అతని నియమం!

"ఏయ్, మర్చా! మా ఆఫీసర్‌గారితో నీ తర్వాత చెబుతానని ఇవాళ ఆఫీసుకు వెళ్ళకు."

ఆమెకు దిక్కు తోచలేదు.

"ఏం? వినబట్టం లేదా? మా ఆఫీసర్ని మంచి చేసుకుంటే నాకు త్వరలో ప్రమోషన్ వస్తుంది. నిన్ను కూడా మా ఆఫీసులో వేయించుకోవచ్చు. చింత చెట్టులా ముఖం పెట్టక కాస్త నీట్‌గా తయారై ఉషారుగా పోష్‌గా ఉండు. తెలిసిందా?"

ఆశ్చర్యంగా చూస్తూ ఉండిపోయింది మృదుల.

"ఏమే? చెబుతున్నది తలలో దూరుతున్నదా? లేదా? మగాడు మూడు ముళ్ళు చాలక ఆరు ముళ్ళు వేసి మనుషుల్నివి! ఆ మాత్రం పోష్‌గా మెలగలేవా?"

మాటల్లో నిప్పులు కురిపించి, ఆ నిప్పుల్లో భార్యని పడేయడం అతని కో హాబీ!

కన్నీళ్ళు పెట్టుకుని వంటగదిలోకి పరుగు తీసింది మృదుల.

కాసేపు పోయాక వంటగదిలోకి నిశ్శబ్దంగా వచ్చాడు భర్త. ఆమె జడ పట్టి గుంజి "ఇవాళ మా ఆఫీసర్ మెచ్చుకోవాలి! ఏం తేడా వచ్చినా తెలుసుగా—నీ తోలు ఒలిచి జోళ్ళు కుట్టి పంపిస్తా!" అన్నాడు.

చదివినా విద్యావికాసాలున్నా స్వతంత్రం లేని మృదుల, బి. ఎస్‌సి. "అంతా స్వయంకృతం! అనుకుని లాభం?" అనుకొని నిశ్శబ్దంగా కుమిలి కుమిలి రోదించింది.

• • •

పదిగా పదకొండుకి ఆఫీసర్ వెంకట్రామయ్యని వెంట బెట్టుకు వచ్చాడు భర్త. అతనిని ముందు గదిలో కూర్చోబెట్టి అత్యుత్సాహంగా కాసేపు కబుర్లు చెప్పాడు. ప్రేమ కొట్టుకుంటున్న ఆ గదిలోంచే భార్యను పరిచయం చేశాడు, ఆయన వద్దని అంటున్నా వినకుండా.

ఆమె కాఫీ తెచ్చింది. అతనిని చూసింది. అతడామెను చూశాడు. దుఃఖం పొంగుకురాగా

ఇతనితోనా యను సొవల్‌గా మెలగాలి! సోషల్‌గా!!' అనుకొంది. దేవుడెంత క్రూరుడు! ఇంత కఠిన శిక్ష విధించి, స్వర్గంలో ఎక్కడో కూర్చుని నవ్వుకుంటున్నాడు కాబోలు!

ఆమె హృదయంలో వన్నని వణుకు ప్రారంభం అయింది.

"అలా ఆగిపోయావేం, మృదూ! ఇవ్వు!!" అన్నాడు తియ్యగా భద్రం.

పరాయి వాళ్ళముందు భార్యపట్ల అతి గౌరవం నటించి, వాళ్ళు వెళ్ళాక "ప్రాయశ్చిత్తం" చేసుకోవడం అతని మరో హాబీ.

సాసరులో కప్పు గజగజ వణుకుతున్నది. ఆ శబ్దం ఆమె హృదయస్పందనలానే వినిపిస్తోంది. అతి ప్రయత్నం మీద కాళ్ళు కదిపి ఆయనకు సాసరు అందించబోయింది మృదుల. కాని వణుకు వల్ల పట్టుతప్పి, కాఫీ అతని మీద ఒలికింది.

అంతే. దయ్యం తరుముకు వస్తున్నట్టు వంట గదికి పారిపోయింది.

భద్రం గుండె భగ్గుమంది. ఎదురుగా ఆఫీసరు గారు తలపట్టుకొని కూర్చున్నారు. అతనికి మృదుల క్షోభ అర్థం అయిందో, ఎందుకు వచ్చానా— అని బాధ పడుతున్నాడో, అవమానంగా భావించాడో గాని— గంభీరంగా ఉన్నాడు.

భార్య తరఫున క్షమార్పణ కోరుకొని, లుంగీ తేవడానికి లోనికి వెళ్ళాడు భద్రం. పనిలో పనిగా వంట గదిలోనికి వెళ్ళి తనలోనే కుమిలిపోతున్న భార్య జుత్తు గుంజి తర్వాత విధించబోయే శిక్షకు అడ్వాన్సుగా అప్పటికి వదిలేశాడు.

భోజనాల తతంగం కూడా అంత సజావుగాసాగ లేదు. కాఫీ వద్ద జరిగిన పొరపాటుని సరిదిద్దడానికి భద్రం ఎంత ప్రయత్నించినా మరింత అభాసు అయింది. మృదుల అడుగులు తడబడుతున్నాయి. చేతులు పట్టు తప్పుతున్నాయి. ఒకటి వడ్డించ బోయి మరొకటి వడ్డిస్తున్నది. పదార్థాలు విస్తరిలో ఇంత, బయట అంత పడుతున్నాయి. పైగా కంగారులో మంచినీళ్ల గ్లాసుని తన్నేసింది. విస్తట్లోకి నీళ్లు వచ్చేసి పదార్థాలు కలగా పులగం అయాయి. తల వంచుకొని గబగబ భోజనం చేస్తున్న వెంకట్రామయ్య ఇబ్బందిగా తల ఎత్తాడు.

కావాలనే భార్య ఇలా ప్రవర్తిస్తున్నదనుకొన్న భద్రం వీరభద్రుడే అయాడు. భార్య చెంప చెళ్ళు మనిపించాడు. "ఏమ్, మొద్దూ! కళ్ళు కనిపించడం లేదా!" అని గర్జించాడు. ఇంకా కసితీరక వీపుమీద దభీ దభీమని గుద్దుల వర్షం కురిపించాడు. ఆమె కిక్కురుమనలేదు. దిగ్భ్రాంతుడైన వెంకట్రామయ్య "వద్దు. ప్లీజ్! ఆమెను బాధ పెట్టకండి" అంటూ లేచాడు.

"మళ్ళా వడ్డిస్తాను. ఉండండి, సార్!" అంటూ భద్రం ప్రతిమాలుతున్నా వినకుండా గబగబ చేతులు కడుక్కొని "డోంట్ వర్రీ! మరోసారి వస్తా" అంటూ బోనులోంచి బయట పడినట్టు బయటపడి దీర్ఘంగా నిట్టూర్చాడు వెంకట్రామయ్య.

ఆయన వెళ్ళిపోగానే మృదుల శరీరం మృదంగంలా మోగింది పది నిమిషాల పాటు!

* * *

## నా సంకేతాలు

నా శిరస్సు
హాలాహలాగ్ని
ధూమ తమస్సు:
నా మనస్సు
దిక్కులా నంత రోదస్సు!
నా గుండె
మూడు తరాల
ఆశయాల
ముతక బట్టల దండె!
నా అంతర్ హృదయం
కాంతి కాంతి కువలయ ప్రియం:
నా నయనాళి
లోక కంటక
దహన జ్వాలావళి:
నా చేతులు
అధర్మ నిధనం కోసం
అట్టు లెత్తిన
వేయి కాగడాల జ్యోతులు:
నా కాళ్ళు
పాత వానల
రేగడి బీళ్ళు
దున్నే
మర నాగళ్ళు:
నా సంకేతాలు
కాంతికి
స్వాగత సంగీతాలు
కుహనాభ్యుదయానికి
కోటి వజ్ర సంపాతాలు!

— 'సశాస్త్రి'

మాధురిని పవర్ ప్యాక్ అంటారు ఆఫీసులో అందరూ. ఆమె మొహంలో చిరునవ్వు చెరగదు. కోపం రాదు. విసుగు లేదు. ఎప్పుడూ ఏదో పని చేస్తూనే ఉంటుంది. తలపెట్టిన పని పూర్తికానిదే నిద్రపోదు.

ఆ రోజు కార్తీక పౌర్ణమి— ఆదివారం సెలవు రోజున వచ్చింది. "వనభోజనం" అన్నారెవరో. కార్యభారం మాధురి నెత్తిన పెట్టేశా రందరూ. నిజానికి ఆమె తన మహిళా మండలి తరఫున వనభోజనం ఏర్పాటు చూస్తున్నది. అదీ, ఇదీ వేరువేరుగా ఎందుకని అందరూ కలిసి ఒకే విందు చేసు కుందామని నిర్ణయించుకున్నారు.

ఆ రోజు అందరూ వూరు చివర చివర మామిడి తోటలో చేరారు. ఒక మూల వంట ప్రయత్నాలు జరుగు తున్నాయి. అందరూ గుంపులుగా చేరి కబుర్లు చెప్పు కుంటున్నారు.

సమయం వృథా చేయడం ఎందుకని మహిళా మండలి తరఫున ఉపన్యాసం మొదలు పెట్టింది మాధురి. అది ఉపన్యాసంలా కాక ఇష్టా గోష్ఠిగా, ఆత్మీయంగా, సరదాగా సాగింది.

స్త్రీని—తోబుట్టువుగానీ, భార్యగానీ కాస్త సాను భూతితో చూడమని పురుషుల్ని కోరింది మాధురి. వెర్రి తలలు వేస్తున్న విదేశీ ఉమన్స్ లిబ్ ఆందోళనను తమాషాగా గేలి చేసింది. డలాంటి సమానత్వం మాకు వద్దు కానీ కనీసం "సగత్వం" ఇవ్వండిచాలు. లేచింది మహిళాలోకం అంటూ మీరు పప్పు రుబ్బ నక్కరలేదు కాని వీలున్నప్పుడల్లా వంట-గదిలో భార్యతో కాస్త కబుర్లు చెప్పండి. సాయం చేస్తున్నట్టు నటించండి చాలు. స్త్రీలు భోళా మనుషులు. ఇట్టే పొంగి పోతారు. సమానత్వం అడగడం మరిచిపోయి చరణ దాసీలం అంటారు. కోపం వస్తే భార్యల్ని తిట్టే వాళ్ళూ, కొట్టేవాళ్లూ ఉన్నారు. వాళ్ళకు నా మనవి ఒకటే. కోపం తీరే వరకూ తిట్టండి. కొట్టండి. కాని కోపం తీరాక మాత్రం వాళ్ళ కన్నీళ్ళు తుడవండి పశ్చాత్తాపం నటించండి. స్త్రీ అమృత హృదయిని. ఇట్టే క్షమించేస్తుంది. కాని ఎంత మంచి మందు అయినా డోస్ ఎక్కువయితే వికటిస్తుందని గుర్తుంచు కోండి. స్త్రీ లేకుండా పురుషుడేమీ సాధించలేనట్టే భర్త సహకారం లేనిదే స్త్రీ కూడా ఏమీ సాధించ లేదు. మా మహిళా మండలి పురుషులకు వ్యతిరేకం కాదు. అందుకే మా మండలి మిమ్మల్ని కూడా ఆహ్వానిస్తున్నది. అక్కడున్న ఆడవాళ్ళతో కబుర్లు చెప్పడానికి కాక, మీ సహకారం అందించి సమ్మానత విరగాపించు కోడానికి రండి, అన్నలారా!

నవ్వుల జల్లుగా, పూలవానలా సాగిపోతున్నది ఆమె ఉపన్యాసం. మాధురి ఇంత చక్కగా మాట్లాడ గలదని తెలియని వెంకట్రామయ్య తన్మయంగా వింటున్నాడు. ఏం ఆలోచిస్తున్నదోగాని తల వంచు కొని కూర్చుంది మృదుల. ఆమె కసలు విందుకు రావాలని లేదు. భర్త బలవంతం మీద వచ్చింది.

"మాటలతోనే కడుపు నింపి వేస్తున్నారు! ఇక వంటలెందుకు? వాళ్ళని పంపివేయండి." జోక్ వేశాడు భద్రం.

మాధురి నవ్వేసింది. "వంట పూర్తి అయేలోగా మరో మంచి మాట చెబుతా. నవలా రాజ్యాన్ని పోషించేదీ, పాలించేదీ, శాసించేదీ స్త్రీలే. మా మండలిలో నవలల్ని కాలక్షేపం కోసం కాక శ్రద్ధగా పఠించి బాగోగుల్ని విమర్శిస్తూ రచయితలకు వేరుగా ఉత్తరాలు వ్రాస్తూ ఉంటాము. మేము అధికంగా విమర్శించింది ఈమధ్యనే వచ్చిన "సమానత్వమా? అధికారమా?" అన్న నవలను. మీరూ చదివే ఉంటారు. వ్రాసింది స్త్రీ కాదు. ఆ నవలలో తల్లి, చెల్లి—నిజానికి స్త్రీ పాత్రలన్నీ ఎంతో ఉదాత్తంగా చిత్రించబడ్డాయి. కాని కథానాయకి పాత్ర మాత్రం మా మండలిలో ఎవరికీ నచ్చలేదు. హీరో సానుభూతి పొందితే హీరోయిన్ మాత్రం పాఠకుల అభిమానాన్ని పొందలేదు. స్త్రీ కోరేది సమానత్వం కాదని, అధికారమనీ

ఆరోపించారు రచయిత. రాసింది మగవాడు కనుక పక్షపాతంగా వ్రాశాడని అందరూ విమర్శించారు. మా అభిప్రాయాలు తెలపడానికి రచయిత అడ్రెస్ కోసం ప్రయత్నించాం. అప్పుడే తెలిసింది అసలు విషయం. ఆ నవల వ్రాసింది ఎవరో కాదు. . ." ఆగి చుట్టూ చూసి "మనమధ్యనే ఉన్నారు" అని పూరించింది.

ఏమిటి సొద—అని విసుక్కుంటున్న వాళ్ళంతా ఉత్కంఠగా ఆమెను చూస్తూ, ఆయనెవరో చెప్పమని వేధించారు.

భద్రం లేచి "నేను కాదుకదా?" అని జోకేశాడు.

కాసేపు ప్రతిఘటించుకొని "ఆ నవల వ్రాసిన రావ్ ఎవరో కాదు..." అని మళ్ళా చుట్టూ చూసి వెంకట్రామయ్య మీద దృష్టి నిలిపింది.

అందరూ అటు చూశారు. సిగ్గుగా ముడుచుకు పోతున్నాడాయన. ఒక్కసారిగా చప్పట్లు మారు మోగాయి. మరి తల ఎత్తలేకపోయాడాయన!

"సార్! మీరు కథానాయకిని అట్లా ఎందుకు చిత్రించారో వివరించి మా అనుమానం తీర్చమని మరీ మరీ కోరుతున్నా" అంటూ అతడు లేచే వరకూ పూరుకోలేదామె.

లేచాడు. కళ్ళు మూసుకుని తల వంచుకున్నాడు, చెప్పదలచుకున్నది ఆలోచిస్తున్నట్టు.

నిశ్శబ్దం...

కళ్ళు తెరిచాడు. మాధురికి ఏదో చెబుతూ వెళ్ళిపోతున్న ముదుల కనిపించింది. నిట్టూర్చి, ధైర్యం తెచ్చుకున్నాడు.

"ఒక్కోసారి ఆడవాళ్ళు మగవార్ని ఎంత ఇబ్బంది పెట్టేస్తారో, పెట్టేసి ఏమీ ఎరగనట్టు ఎలా పక్కకి తప్పుకుంటారో—ఇప్పుడే మీరందరూ చూశారు" అందరూ గొల్లున నవ్వేశారు.

మరేమిటనుకున్నారు—అన్నట్టు నవ్వింది మాధురి.

నవ్వులు సద్దుమణిగాక "నా చిన్నతనంలో నా తల్లి భర్తవల్ల పడిన బాధలన్నీ నేను చూశాను. నా పిన్ని భర్త రాక్షసత్వాన్ని భరించలేక ఆత్మహత్య చేసుకొంది. అలా కాకూడదనే నేను భార్యను గౌరవించాను. ఆరాధించాను. ఇచ్చిపుచ్చుకోవడంవల్ల ప్రేమ పెరుగుతుందని భ్రమించాను. కాని జరిగిందేమిటి?. . .నా భార్యకు నేను లోకువ అయాను.

ఆ నవలలో నాయకీ నాయకులు విడిపోడానికి దారి తీసిన పరిస్థితులనా, కొంతకాలానికి ఆమె మరో వివాహం చేసుకోవడం, సంబంధాలు వస్తున్నా అతడు మాత్రం మళ్ళీ పెళ్ళిచేసుకోకపోవడం—అన్నీ వాస్తవ సంఘటనలే. కొద్ది మార్పులతో అది నా స్వీయ కథ.

నవలలో ఆమె వివాహం చేసుకున్న తరవాత జరిగిన సంఘటనలన్నీ కల్పితమే. ఆ నవల వ్రాస్తున్నప్పుడు ఆమెపట్ల నా హృదయంలో ఏదో మూల కసి మిగిలి ఉంది కాబోలు—రెండో పెళ్ళివల్ల ఆమె అష్టకష్టాలు పడినట్టూ, పశ్చాత్తాపంతో కుమిలిపోతూ చివరికి ఆత్మహత్య చేసుకున్నట్టూ అలాంటివారికి అదే శిక్ష అయినట్టూ వ్రాశాను. కాని ఆ నవల ప్రచురించబడిన తర్వాత తీరికగా చదువుకుంటే, ఆమె జీవితాన్ని అలా అంత చేసి ఉండవలసింది కాదని అనిపించింది.

నేను ఏనాడూ ఆమెను నిజజీవితంలో మళ్ళా కలుసుకుంటా ననుకోలేదు. కాని వాస్తవం కల్పన కన్నా విచిత్రంగా ఉంటుంది. . . .

నే నామెను నిజంగా కలుసుకున్నా—ఈ మధ్యనే. అదే ఆశ్చర్యం అంటే నేను నవలలో వర్ణించిన విధంగానే ఆమె జీవితం సాగుతూ ఉండడం మరింత ఆశ్చర్యం! నమ్మలేని నిజం!

మహిళలు వ్రాస్తున్న చాలా నవలల్లో నాయికికి కొన్ని పడికట్టు లక్షణాలు ఉంటున్నాయి. ప్రత్యేక వ్యక్తిత్వం, ఆత్మగౌరవం, సహనశీలత, నిర్భీకత్వం, ముందు చూపు, తెలివితేటలు ఆమెకు స్వంతం. పురుషునితో సమానత్వం కోసం పోరాడి, కష్టాలు పడి విజయం సాధిస్తుంది ఆమె. ఇది నాణానికి ఒక ప్రక్క మాత్రమే.

కాని రెండో ప్రక్క—సమానత్వమే కాదు, ఆధిక్యం ఇచ్చి ఆత్మీయత పంచిన పురుషుని లోకువ చేసి, అవమానించి జీవితాన్ని దుఃఖభాజనం చేసే' చదువుకున్న మూర్ఖు రాళ్ళూ ఉన్నారు. అహంకారులూ ఉన్నారు. అట్లకర్రలతో భర్తలను వేటాడే విదుషీమణులూ ఉన్నారు. నా దురదృష్టం కొద్దీ నా పరిమిత అనుభవంలో నా కిలాంటి వాళ్ళే ఎక్కువ మంది కనిపించారు. వారికి కావలసింది సమానత్వం కాదు. అధికారమే! నాణానికి ఈ రెండో ప్రక్కనే నేను నా నవలలో చూపించాను. . ."

అంతవరకూ ధాటిగా ఉపన్యసించిన వెంకట్రామయ్య భద్రాన్ని చూచి బిగుసుకు పోయాడు. అతని కళ్ళు తీవ్రంగా, మొగం భయంకరంగా ఉన్నాయి. ఈలోగా ఎవరో కంగారుగా అక్కడికి రావడం, భద్రం హడావిడిగా వెళ్ళిపోవడం జరిగాయి.

"మాధురిని చూశాక నాణానికి నా ప్రక్క కాక రెండో ప్రక్క చూసినట్టు అయింది. ఆమె తన కథ నాకు చెబితే తప్పక మహిళామణులు మెచ్చుకునేట్టు మరో నవల వ్రాస్తానని హామీ ఇస్తున్నా" అంటూ ఉపన్యాసం ముగించాడు వెంకట్రామయ్య.

అందరూ నవలలు చదివినవారేగాని రచయితతో ముఖాముఖీ మాట్లాడినవారు లేరు. ఇప్పు డా అవకాశం లభించింది. అందరూ అతని చుట్టూ మూగి పొగిడి వేస్తున్నారు.

భోజనాలు ఆహ్లాదకరంగా ముగిశాయి.

ఆ రోజు వారి జీవితాలలో ఒక మధురమైన అనుభూతిగా మిగిలి పోయేదే!

కాని వాళ్ళు ఇళ్ళకు బయలు దేరుతుండగా దారుణమైన వార్త తెలిసింది. భద్రం భార్య ఆసుపత్రిలో చావుబ్రతుకుల మధ్య ఉందట. ఆమె ఇందాక తిన్నగా ఇంటికి వెళ్ళి, ఒంటిమీద కిరసనాయిల్ పోసుకుని నిప్పు అంటించుకుందట. కబురు తెలిసి భద్రం హడావిడిగా ఇంటికి వెళ్ళేసరికి ఆమె పరిస్థితి ప్రమాదకరంగా ఉందట. డాక్టర్లు ఆశ వదులుకున్నారట.

ఇళ్ళకు వెళ్ళడం మాని అందరూ ఆసుపత్రికి బయలు దేరారు—కొందరు నడిచి, కొందరు రిక్షాల్లో, ఆటోల్లో.

ఆటోల కోసం నిరీక్షిస్తూ కొద్దిమంది ఇంకా అక్కడే ఉన్నారు.

ఇక ఏమాత్రమూ నిలబడలేక చెట్టుకింద చతికిలబడ్డాడు వెంకట్రామయ్య. విషాద మేఘాలు కమ్ముకుంటున్నది అతని మొగం. కళ్ళు వర్షించబోతున్నాయి. మొగం రెండు చేతుల్లోనూ మూసుకున్నాడు.

కంగారు పడిపోతూ "సార్! సార్!!" అని తట్టి పిలుస్తున్నది మాధురి.

"నే నా నవల రాసి ఉండక పోవలసింది, మాధురి! ముదు నా నవల చదివి ఉంటుంది. నేను సూచించినదే పరిష్కారం అనుకొని ఆత్మహత్య చేసుకుంది కాబోలు నేనెంత పాపం చేశాను మాధురీ!" అంటూ బావురు మన్నాడు అంతటి ఆఫీసరూ.

ఈ ముదు ఎవరో వెంటనే అర్థం కాలేదు మాధురికి. అర్థం అయాక విషణ్ణంగా నవ్వింది.

*

